 గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 28-10-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-28 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-10-29 | 2022-10-30 | 2022-10-31 | 2022-11-01 | 2022-11-02 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 4.0 | 10.0 | 6.0 | 10.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.4 | 32.6 | 32.8 | 31.8 | 31.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.0 | 20.8 | 20.9 | 19.5 | 19.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 85 | 76 | 80 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 60 | 62 | 58 | 66 | 67 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 8.0 | 6.0 | 7.0 | 7.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 200 | 60 | 70 | 30 | 50 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 8 | 4 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-33 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

• వర్ష సూచన ఉన్నందున వేరుశనగ కోత చేపట్టిన రైతులు కాయలలో తేమ 9 శాతం వుండే వరకు ఆరనిచ్చి ఆ తరువాత నిలువ చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

• Farmers who are taking up rabi groundnut sowings in November should follow seed treatment with imidachloprid @ 2 ml. + 4 ml. water followed by tebuconazole @ 1 g. (or) mancojeb @ 3 g./kg seed.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వర్షాల వల్ల తేమ శాతం అధికంగా ఉన్నందున వేరుశనగ కోత చేపట్టిన రైతులు బూజు తెగులు ఆశించకుండా పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కాయలను ఆరబెట్టి గింజలో తేమ శాతం బాగా తగ్గిన తరువాత నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • వరి నాట్లు చేపడుతున్న రైతులు తప్పనిసరిగా సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్ల ఊడ్పుకి 20 సెం.మీ. కాలి బాటలు వేసుకోవాలి. దాని వలన మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించి సుడి దోమ ఆశించే అవకాశాలు తగ్గుతాయి. • నాట్లు విత్తే వారం రోజుల ముందర కాండం తొలుచు పురుగు ఆశించకుండా తప్పనిసరిగా కార్బో ఫురాన్ గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మొగ్గ దశ మరియు పూత దశలో ఉన్నందున మరుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగులు ఆశించకుండా వర్షం లేని రోజున గ్రుడ్లు దశలోనే 5 శాతం వేపగింజల కషాయం (5% NSKE) పిచికారి చేసుకోవాలి. ముందుగా నాటిన పంటలో పురుగు లార్వాలు ఉంటే క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. + డి.డి.వి.పి 1 మీ.లీ./లీ. నీటికి (లేదా) థయోడికార్బ్ 1 గ్రా. చొ.న. పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా వున్న ఎడల థయోడికార్బ్ 1 గ్రా./లీటరు నీటికి కలిపి పంట పై వర్షం లేని రోజుల్లో పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • మొక్క జొన్నలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా మువ్వులలో వేయాలి. |
| గ్రీన్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం వాతావరణం కొత్తగా నాట్లు వేసిన టమాటో పంటలో ముందుగా ఆశించి ఆకుమాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ./లీటరు నీటికి చొప్పున 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |